# తేనెల తేటల మాటలతో

**రచయిత:** శ్రీ ఇంద్రగంటి శ్రీకాంత శర్మ

**పల్లవి:**

తేనెల తేటల మాటలతో
మన దేశమాతనే కొలిచెదమా |
భావం భాగ్యం కూర్చుకొని
ఇక జీవనయానం చేయుదమా ||
|| తేనెల ||

**చరణం-1:**

సాగర మేఖల చుట్టుకొని
సుర గంగ చీరగా మలచుకొని |
గీతా గానం పాడుకొని
మన దేవికి ఇవ్వాలి హారతులు ||
|| తేనెల ||

**చరణం-2:**

గాంగ జటాధర భావనతో
హిమ శైల శిఖరమే నిలబడగా |
గలగల పారే నదులన్నీ
ఒక బృంద గానమే చేస్తుంటే ||
|| తేనెల ||

**చరణం-3:**

ఎందరో వీరుల త్యాగ ఫలం
మన నేటి స్వేచ్ఛకే మూల బలం |
వారందరినీ తలచుకొని
మన మానస వీధిని నిలుపుకొని ||
|| తేనెల ||

Kshetra Carnatic Classical & Kuchipudi Dance Classes
+91 9966200544